ఎదుటి కొంపలు
కూలాలని
ఆశించిన ఆమె
తనతప్పు
గ్రహించిందా?

# పొట్టిముత్యాల వనజ కథ

## బ్రాంచ్

"ఛీ. ఛీ. ఈ కాలం ఎటు పరుగెడుతుందో నాకేం అర్థం గావట్లే.

అన్ని జన్మల్లోకీ – ఉత్తమమైనది మానవ జన్మంటారే ఎందుకూ తగలేసుకోనా.

నరుడికి శుద్ధం బద్ధం లేదు – నరలోతుకీడ్చరా అని వూరికే అన్నారా..."

'ఏంటండీ. మీలో మీరే అలా చిరాకుపడ్తూ తిట్టుకుంటున్నారూ'? భర్త ధోరణి అర్థంగాక – వింతగా చూస్తూ అంది – విదిత.

"అదో – మన ఎదురిటి ఆనంద్ లేడూ".

"ఎవరూ సువర్చల భర్తేనా"

"ఆ ఆ ఆప్రబుద్ధుడే... బ్రాంచ్ ఓపెన్‌చేసాడు. వద్దు. రెండు సంసారాల్ని పోషించలేక నువ్వే ట్రబుల్స్‌లో పడ్తావ్ అని చిలక్కి చెప్పినట్లు అరటి పండు ఒలిచి నోట్లో పెట్టినట్లు చెబితే విన్నాడా?

ఊఁహూఁ! ఈ విషయంలో మాత్రం నేవెరి మాటా విననంటే విననని – దూరాడా చిన్నింట్లోకి.

రేపు మవ్వేలాగైనా– ఆనంద్ భార్య చెవిలో– ఈ విషయం వూది– అతడికి బుద్ధి వచ్చేట్లు– బాగా గడ్డి పెట్టమను..."

"అందుకా మీకింత లేటయ్యింది! ఎక్కడి పీడకో ఎక్కెక్కేడ్చినట్లు. మనకెందుకండీ ఈ పీకులాట.

నే ఛస్తే చెప్పను. దానికలాగే కావాల్లెండి. ఈ వీధికంతా– ఆమొక్కత్తే అందగత్తెనీ– ఆ మొగుడు నెత్తిని పెట్టుకుని చూసుకుంటాడనీ– తెగ గొప్పలుపోతూ అందరితో చెప్పుకుంటుంటుంది.



ఇకముంది— అతడు— ఆ ముండలో— 'తైతక్క'లాడ్తుంటే. అప్పుడెగ్గాపి— దీని తిక్క కుదుర్చు. 'సరేనా' అంది ఏడిచి.

"[illegible]

కాస్త సానుభూతి చూపించు.''

"మీకు తెలీదండీ. ఆవిడ పొగరణగాలం [illegible]

అప్పుడు చూడాలి. వెలవెలబోతున్న ఆ సువర్చల ముఖాన్ని వెర్రి సంతోషంతో— ఆ రాత్రంతా నిద్రపట్టక— బెడ్‌పై పొర్లసాగింది విదిత.

"ఏమండీ. బయట ఆరేసిన నా రెండు చీరలూ కన్పడ్డం లేదండీ". అప్పుడే వచ్చిన భర్తతో ఖంగారుగా అంది.

"ప్చ్! ఈ దేశం ఎటుపోతుందో నాకర్ధం గావడం లేదే. మనిషి కెలాగూ రక్షణ లేదు.

కానీ కట్టుకునే గుడ్డక్కూడా..."

"మీ మెట్ట వేదాంతం కట్టిపెట్టి— ముందు పోలీసులకి..."

"పోలీసులకా! పిచ్చిదానా! పోలీస్ కంప్లయింట్ ఇవ్వడమంటే— అర్ధణా కోతి అణా బెల్లం తిన్నట్లేనే".

"మరిప్పుడేం చెయ్యిమంటారు. నా రెండు చీరలకీ నీళ్ళొదులుకోవల్సిందేనా? అసలే అవి కొత్త చీరలండ. పట్టుమని నాలుగు తడవలైనా తృప్తిగా కట్టలేదండీ. ఏ దొంగ సచ్చినోడు పట్టుకెళ్ళాడో? ఏమో? వాడి చేతులిరిగిపోనూ" అరోజంతా ముక్కుచీదుకోసాగిందామె.

"ఇవ్వాళ మరీ ఆలస్యమైందేంటి" నిద్ర కళ్ళను— నులుముకుంటూ— చిన్నముల్లు మూడు మీదుండటంచూసి ఆశ్చర్యపోతూ అంది.

"ఏం చెప్పనే. ఆ ఆనంద్ మళ్ళీ మరో బ్రాంచ్‌ని ఓపెన్ చేసాడు'? బాధగా అంటూ మంచంపై వాలాడు.

"మీకిది వరకే చెప్పాను కదా. ఎవరెటు పోతే మనకెందుకూ అని మీరిలా తొలికోడి కూసేంతవరకూ అతడికి బుద్ధి చెబుతూ కూర్చుంటే— నిద్ర లేమితో— మీ ఆరోగ్యమేం కాను చెప్పండి.

"ఆ మనిషికి కనువిప్పు కల్గేంతవరకూ— నీతి సూక్తులు చెప్పడం— నా విద్యుక్త ధర్మం..."

"ధర్మం లేదూ— గాడిద గుడ్డా లేదు. మీరూరుకోండీ. అతడు— ఆ సువర్చలతో సుఖపడలేక పోతున్నాడేమో. అందుకే వేరే దార్లెతుక్కుని— పబ్బం గడుపుకుంటూంటే— మధ్యలో మీకెందుకీ కంఠశోష".

విదితకు మాత్రం మహా సంబరంగా వుంది. ఇహచూడాలి. శోక సముద్రంలో మునిగివున్న ఆమెగారి ముఖం ఇన్నాళ్ళూ తలెగరేస్తూ విర్రవీగిపోయేది.

మొన్నొక బ్రాంచ్ ఇప్పుడు రెండోది— వెంటవెంటనే ఈ వూర్నిండా బ్రాంచెస్ ఓపెన్ అయిపోతే— అప్పుడుంటుంది— మజా!

ఆ మరురోజు... మధ్యాహ్నం— గేటు తీసుకువస్తున్న— సువర్చలని చూసి— ఎప్పుడూ ఇటుకేసి రాని మనిషి— అలా రావడంతో అంతరార్ధమేమిటా అనుకోసాగింది.

వచ్చి— హాల్లో కూర్చుని దిగాలుగా తలదించుకుని కూర్చుందామె.

ఆమెని చూస్తుంటే పుట్టెడు దుఃఖాన్ని మూట కట్టుకుని వచ్చినట్లుంది.

మొగుడి భాగోతం— తెల్సిపోయింది కాబోలు. అందుకే నా సలహా సంప్రదింపులకోసం వచ్చుంటుంది.

అడిగితే నేనేం చేయాలి? నేనేదైనా

సలహో ఇస్తే అది పాటించి ఆమె భర్తని మంచిదారిలోకి మళ్ళించుకుని— మళ్ళీ మునుపటిలా మారిపోతే.

హమ్మో. నే ఛస్తే సలహో ఇవ్వను. ఇప్పుడంటే— మొగుడు చేసిన నిర్వాకానికి నెత్తిమీద కెక్కిన కళ్ళు క్రిందకి దిగి నా ఇల్లు కన్పడింది. ఇన్నాళ్ళూ ఇటు తిరిగైనా చూసేదా!

అందుకే అంటూరు విర్ర వీగినమ్మ విరక్కపోతుందా! అని మెల్లగా గొంతు సవరించుకుని— బాధాపూరితనయనాలను— ఆమె వంక సారిస్తూ.

"విదితగారూ ఎలా చెప్పాలో నాకర్థంగా వటం లేదండీ. ఇది తెల్సినప్పట్నుండీ నా మనసు మనసులో లేదంటే— నమ్మండీ అందుకే. ఏది ఏమైనా తెగించి మీ దగ్గరకొచ్చేశాను..."

"నా చేతిలో ఏముందమ్మా పుట్టగానే ఆ బ్రహ్మదేవుడు— నుదుట రాసేసే— తోసేస్తాడీ భూమ్మీద.

ఒక్కటి గుర్తుంచుకో. ఆడదానికి ఒక్క అందముంటే సరిపోదు. ఆకర్షణతో— ష్ర దుచులతో— భర్తని తృప్తిపరచగల్గే తెలివితేటలూ వుండాలి.

పెళ్ళాంలో— ఆ సుఖం లేని మగాడు— బ్రాంచెస్ ఓపెన్ చేసుకోక మరేం చేస్తాడూ

అయినా సిఫారసులతో— సలహాలతో— కూలిపోయిన సంసారాల్ని నిలబెట్టడం కష్టం. నాకవతల బోలేదు పనుంది".—

"అదేంటండీ అలా అంటారూ మీ వారిప్పటికే— ఇద్దర్ని సెటప్ చేసుకునుంటే మీరేమీ పట్టించుకోకపోవడం చూస్తుంటే నిజంగా నాకు మతిపోతోందండీ

ఇంకో విషయం ఆ రోజు మీరు బయట ఆరేసిన చీరలు మీ వారే పట్టుకెళ్ళిపోవడం మా కళ్ళారా చూశాం'

సాటి మనిషిగా— తోటి నైబర్‌గా మీరు కష్టాల్లో కూరుకు పోతుంటే చూస్తూ వూరుకోగలిగే— కుత్సిత స్వభావం ఎవర్కైై



వంటు!

గోపీతో రమేష్ జాలిగా చెప్పాడు "మీ ఆవిడ రోజూ వంట చేయమన్నంత మాత్రాన అలా ఏడవాలా?"
"నా పెళ్ళాం కోరిన జరీచీర కొన్నా కూడా వంట చేయమంటే ఏడవక ఏం చేయను!"
"...!?!"


—పోలిశెట్టి బదర్ (వడ్లమూరు)

నా వుంటుందా చెప్పండి.

భద్రై సుమతి రాతలూ భగవదేచ్ఛలూ అంటూ జాప్యం చేస్తూ కూర్చోక - మీ వారింటికి రానానే - బాగా బుద్ధి చెప్పండి..."

సువర్ణ మాటలతో కొయ్యబారిపోయిన విదిత— వెంటనే తేరుకోలేక పోయింది.

*




డిజైన్: ఆర్.తారాబాలకృష్ణ(హైదరాబాద్)